అర్జీల పరిష్కారంలో జాప్యం వద్దు

■ నిర్మల్ కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

నిర్మల్ టౌన్, డిసెంబర్ 18 : ఆర్జీల పరిష్కారంలో సంబంధిత అధికారులు జాప్యం చేయవద్దని పెండింగ్ దరఖాస్తులను సత్వరం పరిష్కరించేందుకు కృషి చేయాలని నిర్మల్ కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అధికారులతో కలిసి ప్రజా వాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం 11 గంటల నుంచి ఒంటి గంట వరకు ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించారు. అర్జీదారులు సమస్యను కలెక్టర్ వివరించి సమస్యను పరిష్కరించాలని విన్నవించగా దాన్ని సంబంధిత అధికారులకు సమస్యను పరిష్కరించాలని కోరారు. అదనపు కలెక్టర్ కిశోర్‌కుమార్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజల్ అహ్మద్, ఆర్డీవో రత్నకల్యాణి, డీఆర్వో లోకేశ్‌కుమార్ పాల్గొన్నారు.

భూసమస్యలను పరిష్కరించాలి...

జిల్లాలోని అన్ని మండలాల్లో భూసమస్యకు సంబంధించిన ఆర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని ఆయా తహసీల్దార్లు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి పరిష్కరించాలని కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. అధికారులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

నిర్మల్ చైన్‌గేట్, డిసెంబర్,18: మహిళలు ఆర్థికంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అన్నారు. నిర్మల్‌లోని ఆర్కే కన్వెన్షన్ హాల్‌లో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఎస్‌హెచ్‌జీ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి మెగా లోన్ మేళా ఎంతో ఉపయోగపడుతుందన్నారు. మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఆయా రంగాలలో రాణించాలన్నారు. ఈ సందర్భంగా 110 స్వశక్తి సంఘాలకు రూ. 12 కోట్ల రుణాల చెక్కులు అందించారు. డీజీఎం శంకర్, హిమ్రాన్, ఏజీఎం శివ కోటయ్య, డీఆర్డీవో విజయలక్ష్మి, ఎల్‌డీఎం చంద్రశేఖర్ బ్యాంకు అధికారులు, స్వశక్తి సంఘాల మహిళలు పాల్గొన్నారు.

నిర్మల్ చైన్‌గేట్ : మహిళా సంఘాలకు చెక్కు అందిస్తున్న కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్



నిర్మల్ టౌన్ : దరఖాస్తుదారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

నేడు కేజీబీవీ భవనం ప్రారంభం

■ నమస్తే తెలంగాణ కథనానికి స్పందన

పెంబి, డిసెంబర్ 18 : మండలంలోని మందపల్లి గ్రామంలో రూ. 3.5 కోట్లతో నిర్మించిన కస్తుర్బా గాంధీ విద్యాలయ భవనాన్ని మంగళవారం ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు ప్రారంభించనున్నారు. అన్ని ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు. నూతనంగా ఏర్పడిన పెంబి మండలం మందపల్లి గ్రామంలో కేజీటూపీజీ విద్యలో భాగంగా 2017 సంవత్సరంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కస్తూర్బా గాంధీ విద్యాలయ్యాన్ని ప్రారంభించింది. ప్రస్తుతం ఈ పాఠశాలలో 225 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. సకల సౌకర్యాలతో నిర్మించిన భవనం అందుబాటులోకి వస్తుండడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. భవనం పూర్తైనెల రోజులైనా పాఠశాలను ప్రారంభించకపోవడంతో గత శుక్రవారం 'నమస్తే తెలంగాణ' పత్రికలో 'కేజీబీవీ ప్రారంభానికి మోక్షం ఎప్పుడో' అనే కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన అధికారులు మంగళవారం పాఠశాల ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

ఆలయాల్లో ధనుర్మాస ప్రత్యేక పూజలు

దస్తురాబాద్, డిసెంబర్ 18 : మండల కేంద్రంలోని లక్ష్మీ నరసింహ స్వామి,శ్రీ వెంకటేశ్వర స్వామి, రేవోజి పేటలోని రామలింగేశ్వర స్వామి ఆలయాల్లో ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. కాగా సోమవారం అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గొడిసెర్యాల రాజ రాజే శ్వర స్వామి ఆలయంలో భక్తుల సందడి నెల కొంది. స్వామి వారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు చేసి మొక్కులను తీర్చుకున్నారు. కాగా మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని ఆలయ కమిటీ, అర్చకులు కొండమాచార్యుల ఆధ్వర్యంలో ముస్తాబు చేశారు. అర్చకులు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

నేడు మహాలక్ష్మి ఆలయ వార్షికోత్సవం

ముస్తాబైన శ్రీమహాలక్ష్మి ఆలయం

ఖానాపూర్, డిసెంబర్ 18 : ఖానాపూర్‌లోని శివాజీనగర్ శ్రీమహాలక్ష్మి ఆలయం రెండో వార్షికోత్సవాన్ని మంగళవారం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఆలయాన్ని సుందరంగా ముస్తాబు చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేయనున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

దస్తురాబాద్,డిసెంబర్ 18 : ఉట్నూర్ మండల కేంద్రంలో తన నివాసంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ సోమవారం మండ లంలోని పలు గ్రామాలకు చెందిన పలువురి లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. రాష్ట్రంలో ఆరు గ్యారెంటీ పథకాలు తప్ప కుండా అమలు చేస్తామని, ఇది వరకే 2 గ్యారెంటీ పథకాలను అమలు చేసినట్లు పేరొన్నారు. కాగా తన నివాసంలో ఎమ్మెల్యేను మండల కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శుభా కాంక్షలు తెలిపారు. మండలంలో నెలకొన్న సమ స్యలను వివరించి, సమస్యలను పరిష్కరించాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా చూస్తామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎండీ జాకీర్, జూనియర్ అసిస్టెంట్ సురజ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుండా నరేశ్, నాయకులు పూల్యా నాయక్, వెంకటేశ్, రవి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను అందిస్తున్న ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్

ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

దస్తురాబాద్ : గ్రీవెన్స్‌లో పాల్గొన్న అధికారులు

కడెం : మాట్లాడుతున్న డిప్యూటీ తహసీల్దార్ చిన్నయ్య

దస్తురాబాద్, డిసెంబర్ 18 : ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ ఎండీ జాకీర్ పేర్కొన్నారు. సోమవారం తహసీల్ కార్యాలయంలో ప్రజా వాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. పలు శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు గ్రీవెన్స్‌లో పాల్గొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ఎంపీడీవో విజయ్ భాస్కర్ రెడ్డి,ఏఈ కెశెట్టి శ్రీనివాస్, ఎంపీవో అనిల్ కుమార్, వెటర్నరీ అసిస్టెంట్ సుకన్య, గంగాధర్ పాల్గొన్నారు.

18 ఏళ్లు నిండిన వారిని ఓటర్లుగా నమోదు చేయాలి

కడెం, డిసెంబర్ 18 : కడెం, దస్తురాబాద్ మండలాలకు చెందిన బూత్ లెవల్ అధికారులు, సూపర్‌వైజర్లతో ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో డిప్యూటీ తహసీల్దార్ చిన్నయ్య శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నయ్య మాట్లాడుతూ జనవరి 1వ తేదీ 2024 వరకు 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులను ఓటర్లుగా చేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అయా గ్రామాలకు చెందిన బూత్‌లెవల్ అధికారులు, రెండు మండలాల సూపర్‌వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

చర్చిలో కేక్ కట్ చేస్తున్న పాస్టర్లు

ఘనంగా ముందస్తు కిస్మస్ వేడుకలు

కడెం, డిసెంబర్ 18 : ముందస్తు కిస్మస్ వేడుకలను పురస్కరించుకొని మండలంలోని పలు చర్చిల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దబెల్లాల్‌లోని క్యాథలిక్ చర్చిలో ఈ వేడుకలను ఆదివారం రాత్రి అత్యంత ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా క్యాథలిక్ బిషప్ ప్రిన్స్ అంథోని హాజరై ఏసుక్రీస్తు జన్మ సందేశాన్ని వివరించారు. అలాగే ఈ నెల 25వ తేదీన నిర్వహించే కిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహిస్తామని, అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. చిన్నారుల ఆట పాటలు, నృత్యాలతో అలరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి విస్వాసులు, దైవజనులు తరలివచ్చారు. క్యాథలిక్ చర్చి ఫాస్టర్ జోషి, తదితరులు పాల్గొన్నారు.